గాంధీ టోపీ గవర్నర్

బారిస్టర్ ఈడ్పుగంటి రాఘవేంద్రరావు

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

ఎమెస్కో

Gandhi topi Governor
Barrister Idpuganti Raghavendra Rao
- Acharya Yarlagadda Lakshmi Prasad

గాంధీ టోపీ గవర్నర్ - బారిస్టర్ ఈద్పుగంటి రాఘవేంద్రరావు
- ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

సంపాదకులు : **డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**

ముద్రణ : **సెప్టెంబర్, 2021**

మూల్యం : **100/-**

ISBN: 978-93-91517-09-0

టైటిల్ డిజైన్: **జి. పురుషోత్త్ కుమార్**

ప్రింటర్స్ : **రైతునేస్తం ప్రెస్,** హైదరాబాదు.

ప్రచురణ
ఎమెస్కో బుక్స్, ప్రై.లి.
1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ,
హైదరాబాద్ -500 029, తెలంగాణ.
e-mail : emescobooks@yahoo.com
www.emescobooks.com

బ్రాంచ్ ఆఫీసు
ఎమెస్కో బుక్స్, ప్రై.లి.
33-22-2, చంద్రం బిల్డింగ్స్
సి.ఆర్. రోడ్, చుట్టుగుంట
విజయవాడ-520 004, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 0866-2436643
e-mail : emescovja@gmail.com
sahithi.vja@gmail.com

విషయసూచిక

1.	మధ్య పరగణాలు, స్వాతంత్ర్యోద్యమం	17
2.	ఎక్కడైనా రెపరెపలాడే తెలుగుపతాక	25
3.	విద్యార్థి దశ నుంచే దేశభక్తి	31
4.	లోకమాన్య తిలక్ స్ఫూర్తితో...	37
5.	గాంధీజీ అడుగుజాడల్లో..	47
6.	కాంగ్రెస్‌లో క్రియాశీలక పాత్ర	56
7.	స్వరాజ్య పార్టీ నేతృత్వం	64
8.	ప్రభుత్వ ప్రాకారంలో..	73
9.	గాంధీ టోపీ గవర్నర్	93
10.	కీలక ఘట్టాలు	105
11.	ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తపన	120
12.	అజరామరం ఆయన కీర్తి	129
13.	ముఖ్యమైన తేదీలు	149
14.	ఉపయుక్త సమాచారం	151

1

మధ్య పరగణాలు, స్వాతంత్ర్యోద్యమం

ఇవాళ మధ్యప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రానికి ఒక ఘనమైన చరిత్ర ఉన్నది. ప్రాచీన కాలంలో నందులు, మౌర్యులు, గుప్తులు ఈ ప్రాంతాన్ని ఏలారు. క్రీ. పూ ఆరవ శతాబ్దంలో ఉజ్జయిని రాజధానిగా ఉన్న అవంతి మహాజనపద ప్రాంతం ప్రస్తుత మధ్యప్రదేశ్‌లో భాగం. ఆ తర్వాత దేశంలోని అనేకమంది పాలకులు ఈ ప్రాంతాన్ని పాలించారు. మాల్వా ప్రాంతాన్ని దక్షిణ భారతానికి చెందిన రాష్ట్ర కూటులు 8 నుంచి10 శతాబ్ది వరకు దాదాపు రెండు శతాబ్దాలు పాలించారు. 16వ శతాబ్దంలో ప్రస్తుత మధ్యప్రదేశ్‌లో అత్యధిక భాగం మొగల్ చక్రవర్తి అక్బర్ అధీనంలోకి వచ్చింది. గోండ్వానా, మహాప్రాంతాలను గోండు రాజులు ఏలేవారు. 1707లో ఔరంగజేబ్ మరణించిన తర్వాత మధ్య భారత్‌లో మొగలుల పట్టు తగ్గిపోయి మరాఠాలు విస్తరించారు. 1737లో భోపాల్‌లో జరిగిన యుద్ధంలో మరాఠాలు మొగల్ బలగాలను ఓడించి మాల్వాలో అధిక భాగాన్ని స్వాధీన పరుచుకున్నారు. 18వ శతాబ్ది అంతటా మరాఠా సామ్రాజ్యం మధ్యప్రదేశ్‌లో అధిక భాగం కొనసాగింది. 1775–1818 మధ్య బ్రిటిష్ వారికీ మరాఠాలకు మధ్య మూడు యుద్ధాలు జరిగాయి. మూడవ యుద్ధంలో బ్రిటిష్ వారు మధ్యభారత్‌లో అధిక భాగం ఆక్రమించారు. ఇండోర్, భోపాల్, నాగపూర్, రేవాతో పాటు అనేక చిన్న రాష్ట్రాలను సంస్థానాలుగా మార్చారు, మహాప్రాంతం బ్రిటిష్ పాలనలోకి నేరుగా వచ్చింది, 1853లో బ్రిటిష్ నాగపూర్‌ను స్వాధీనపరుచుకుంది. నాగపూర్‌లో మధ్యప్రదేశ్‌లో కొంత భాగమే కాక తూర్పు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లో అధిక భాగం ఉండేవి. వీటిని సాగర్, నెర్బుదాలతో కలిపి మధ్య పరగణాలను ఏర్పరిచారు. ఉత్తర మధ్య భారత్‌లోని సంస్థానాలను బ్రిటిష్‌కు చెందిన సెంట్రల్ ఇండియా ఏజెన్సీ పాలించేది.

భారత దేశంలో విదర్భ, మహాకోసల్, ఛత్తీస్‌ఘడ్, బేరార్ కలిపి బ్రిటిష్ కాలంలో ఒక రాష్ట్రంగా ఉన్నాయని, దానికీ ఒక చరిత్ర ఉన్నదని ఎంతమందికి తెలుసు?